చిన్న కథ

దున్నే వానిదే భూమి

— నవకుమార్

రామయ్యతాత ఈనాడు నడుం వంగి, తలనెరసి, సత్తువుడిగిపోయాడు. కాని, ఒకనాడు మోహన్ వలె యువకుడే. ఆనాడు తన తండ్రి నన్యాయంచేసి జమీందారు సగంపొలం కాజేశాడు. తన తండ్రి చేసేదేమీలేక "కర్మ" అని వూరుకున్నాడు. నాటినుండి నాలుగెకరాల కొండ్రతో రామయ్యతాత యీడుస్తున్నాడు. ఈలోపల అనేక విశేషాలు, సంఘర్షణలు జరిగాయి. ఉన్నదానిని నిలుపుకోవడమే ప్రధానమనుకొన్నట్లు తాత వాటన్నింటికీ దూరంగా వుంటూ వచ్చాడు. అతనిలో ఏవో ఆలోచనలు పుట్టేవి. అతని హృదయం న్యాయం కోసం పరితపించేది. వుద్రేకపడేది, కాని ...ఈ "కాని"తో రామయ్యతాత మెదడు వేడెక్కేది. తాత ఆలోచించేవాడు తర్కించేవాడు. అతని ఆలోచన తరతరాల కష్టాల నెదొర్కొని అసమర్థమైంది. అతను ఎంతో ఆలోచించేవాడు. సమాధానం ఒకటే—"మనం పట్టుబట్టి నెగ్గలిగితే కావలిసిందేముంది! ఐనా, బ్రహ్మ రాత తప్పించడం ఎవడితరం! భార్యపోయిన దగ్గరనుంచి తినో తినకో ఆడిని పెద్దాడిని చేశా. ఆడి గీత బాగుంటే నాలుగు మెతుకులకు లోటు లేకుండా జరుగుతుంది."

తాతకు ఎప్పుడూ ఇదే ఆలోచన నాగలి దున్నేటప్పుడు, కుప్పనూర్చేటప్పుడు, అన్నం తినే వేళ, చుట్టకాల్చేటప్పుడు, నిద్రపోయేముందు - ఎప్పుడూ ఇదే ఆలోచన.

మోహన్‌ను చదివిద్దామనికూడ చాల సార్లు ఆలోచించాడు. "ఆడితిప్పలాడు బడతాడు ఏదో నాలుగుముక్కలు చెప్పిస్తే కాస్త గౌరవంగా బ్రతుకుతాడు," అనుకునేవాడు. కాని వూళ్లోవున్న గ్రాంటు స్కూల్లో ఐదవ తరగతివరకు చెప్పించే సరికి గగనమైంది. కొండ్రకుమించిన దేముంది? చదువుకున్నవాళ్ళందరూ వుద్యోగాలు చేస్తున్నారా? కాస్త అండదండగా వుంటాడు. పనిగొడవలోపడితేనే మంచిదని చదువు మాన్పించాడు. "చుక

కైన కుర్రవాడు. చదివించు! పైకి వస్తాడు" అని బడిపంతులనేకసార్లు చెప్పినా వినిపించుకోలేదు.

"నాయనా! తీరిగ్గా వున్నప్పుడు పంతులుగారి దగ్గరకు వెళ్ళి కాస్త లెక్కా డొక్కా నేర్చుకో. ఏదో యీవిధంగా బండిని సాగించుకపోతూనా యీ చేతుల మీదుగా నిన్నొకయింటివాణ్ణి చేసి సుఖంగా వెళ్ళిపోతా!" అనిమాత్రం అంటూ వుండేవాడు.

* * *

రోజులుగడచిపోతున్నాయి. వారాలు నెలలు, సంవత్సరాలు. తాతకంతా అగమ్యగోచరంగావుంది. తన తండ్రులనాటికంటె యీనాడు దేశం తెలివిమీరిపోయింది అందరికీ రాజకీయాలే. ఏమూల జూచినా వివాదాలే అన్నీ పార్టీలే. ఒకళ్ళంటే ఒకళ్ళకు గిట్టదు. చర్చలు, సిద్ధాంతాలు, ఉపన్యాసాలు

మోహన్‌కు వివాహమైనప్పట్నుంచీ ఒక కొత్త ఉత్సాహం, ఆవేశం వచ్చిపడ్డాయి భార్యవల్లకాదు. మామగారి ఊళ్ళో పరిస్థితి అలాంటిది! ఒక పుస్తకాలేమిటి. ఒక మీటింగులేమిటి అన్నీ అవే. ఎప్పుడూ తమగ్రామంలోకూడ యువకుల్ని ప్రోగుచేసి రాజకీయాలుచెబుతూవుండేవాడు.అప్పుడప్పుడు మీటింగులు జరిగేవి. రామయ్యతాతకు మోహన్ చెప్పేదంతా న్యాయంగానే కన్పించేది. అతనికి తిరుగు చెప్పలేక పోయేవాడు. తన మనస్సులో ఎన్నాళ్ళనుంచో వున్న కోర్కె! ఆకోర్కె మహావేశాంతమై కంచుగంటలాగ మ్రోగుతున్నది. ఈలోపల వరద వచ్చింది పోయింది. ఆయేడు అయిన అప్పులకు ఒక యకరం భూమి కూడ జమీందారుకు దత్తమయింది.

తాత శక్తులుడిగి పనిచేయలేకపోయినా గేదెల్ని మేపుకురావడం, తనతోబాటు వృద్ధాప్యంలో వూగిసలాడే బోడెద్దు సంరక్షణ చేయడంపనిగాపెట్టుకున్నాడు. నాలుగు సంవత్సరాల నుంచి ఒక ఎద్దుతోనే బక్కళ్ళ వ్యవసాయం చేస్తూ నెట్టుకొస్తున్నారు ఇక యీ సంవత్సరం ఏ విధంగా అడ్డుపెట్టుకుందామన్నా పనిగడిచేటట్లులేదు. వరద వచ్చి మూడెకరాల పంట పోయింది. ఇంకెలాగ బ్రతికేది?

* * *

తీరిగ్గా వున్నరోజుల్లో రైతులంతా ఒకచోట చేరిపిచ్చాపాటి మాట్లాడుకుంటూ వుంటారు. ఆసంవత్సరం వరదలో పనులు కుంటుబడిపోయినై. ఒకనాడు లంక రైతులంతా ఊడలుదిగిన పెద్దమర్రిక్రింద సమావేశమయ్యారు. కాని వారి ముఖాల్లో ఉత్సాహం మాత్రం లేదు. వారిలో ఒక మూల రామయ్య తాతకూడ చుట్టకాల్చుకుంటూ విచారంగా కూర్చున్నాడు.

"నాయనా ఏమో! ఎక్కడ చూసినా కరువు, కరువుఅంటున్నారు. ఆ కాంగ్రెస్ మంత్రుల చలవవల్లనైనా మన అదృష్టం బాగుంటేతొందరలోనేదున్నుకోవచ్చులే. ఓటిచ్చిం విశ్వాసమైనా వుండదా?" అన్నాడు రామయ్య తాత మాటల సందర్భంలో.

"మనం రోజూ వార్తలు వింటూకూడా మంత్రుల చలవ అనుకోవడం బాగానే వుంది. ఒకవైపు జమీందారు పోలీసు బల

గంతో తయారై చేలోకివస్తే కాల్చేయ డానిక్కూడా సిద్ధంగావున్నాడు. అదీ గాక మునిగిపోయినంతమాత్రాన వాడిపొల మెట్లా అవుతుంది. రామయ్యతాతా! మీ కాలంలో జమీందారు కెంత పొలముం డేది?" అని ధారాళంగా మాట్లాడుతు న్నాడు రైతుబిడ్డ సుబ్బారావు.

"అసలు మా తండ్రుల కాలంలో సెంటు పొలముండేదేమిటి? అప్పుడు ఈ పొలమంతా రైతులదే గదంటరా: ఎక్కడ కాస్త దండిగా పండిగా వుండేది, ఆ ముంపుకు కాస్త, ఆ ముంపుకు కాస్త యిప్పుడిప్పుడు నానా దుర్మార్గాలతో ఎక్కడ చూసినా జమీందారు పొలమ యిందిగాని..." ఇంకా రామయ్య తాత ఏదో చెప్పబోతున్నాడు. ఇంతలో వాళ్ల ఖులాసా కాలక్షేపానికి భంగం కలిగిస్తూ చాటింపు వినిపించింది—

"ఇందుమూలముగా అందరికి తెలియ జేసేదేమిటంటే ఈయేడు తేలిన పొల మంతా జమీందారుగోరు మా లచ్చమ్మ మేడదగ్గిర పాటబెడతారుగనుక కావాల్సి నోరు పాడుకోవొచ్చు హో—ఓ

అంతా విన్నారు. అందరికీ అర్థమ యింది. తనదికాని పొలాన్ని వేలం వేసే ఆ తత్వానికి అందరి ముఖాలూ క్రోధంతో ఉద్రేకంతో ఎర్రబారినయ్. రైతులంతా కలిసిరికూడ పిలుచుకోడానికి బ్రతుకు తెరవు ఆలోచించుకోడానికి మర్రిక్రింద సభ జరిపారు.

"జమీందారు జలగలాగ మన రక్త మాంసాలు పీలుస్తున్నాడు. మనతాతలు దున్నినభూమి మన తండ్రులకు దక్క లేదు. మన తండ్రులు తమ చమటోడ్చిన భూమి మనకు దూరమయింది. మనసత్తు వతో పగలదున్నిన ఈ భూమి రేపు జమిందారు వశమౌతుంది. అసలుదున్నేది పండించేది మనంగదా? మనశక్తి మన విలువ మనకు తెలియకుండా చదువు సంధ్యలేని అమాయకుల్ని చేసి మన కష్టాన్ని దోచుకుంటున్నారు. మనభూమి మనకు దక్కాలంటే జమిందారును యెదిరించక పోతే లాభంలేదు. పైగా ఈజమిందారీ పద్ధతినిరద్దుచేయడంలో మనమంత్రులు నా నాటికిజంమిందారులకేలొంగిపోతున్నారు. మనం మన కాళ్లమీద నిలబడి మంత్రివర్గ పోలీసు సహాయాల్ని ఖండించుతూ మన భూమికోసం పోరాడాలి. ఏకమై నిల బడితే మనం జయించితీరుతాం. దున్నే వాడిదేభూమి మనందున్నాం. కష్టించాం. చమటోడ్చాం, యీ భూమంతా మనదే... "మోహన్ చెప్పిన ఈమాటలు విన్నారు. వారి మనసుల్లోదే, వారు చెప్పలేనిది అతను గట్టిగా నొక్కి చెప్తుతున్నాడనిపించింది. సరేనంటే సరే ననుకున్నారు. వెంటనే కాపాడుకోకపోతే జమిందారే లాక్కొని వేలంవేస్తాడని గ్రహించారు.

* * *

ఇవ్వాళ తమ తమ భూముల్ని దున్ను కుంటానికి రైతులు బయలు దేరారు. "మనదేభూమి" "దున్నేవాడిదే భూమి" జమిందారీ విధానం నశించాలి!" అనే నినాదాలు మిన్ను ముట్టాయి. మోహన్ అందరికంటె ముందున్నాడు.

తాతకు భూమంతా తిరిగిపోయినట్లని పించింది. కాళ్లు చేతులు వణక సాగాయి

నెమ్మదిగా మోహన్ దగ్గరకు వచ్చాడు న్యాయం, పుత్రప్రేమ అతనిలో సంఘర్షించుకుంటున్నాయి. ఎన్నో చెప్పాడు. అనలేక అనలేక చివరకు "సరేనీయిష్టం" అన్నాడు. ముడుతలు పడిన రామయ్య తాత బుగ్గలమీద కన్నీరు ప్రవాహం కట్టింది. రామయ్యతాత అశ్రుపూరిత నేత్రాలు అతన్నేదో అడుగుతున్నాయి. దుఃఖంతో నిండిన వృద్ధగొంతునుండి ఏవో మాటలు విన్పించాయి. "నాయనా రెక్కలు సల్లగా వుంటే ఎట్టయినా బ్రతకొచ్చు. బ్రతికుంటే బలుసాకు తింటాం. తలకు మించిన పనులు దేనికిరా?" అందరితో పాటు మోహన్ ముందుకు నడిచాడు.

వచ్చే దుఃఖాన్నాపుకుంటూ నడుం విరిగిపోయిన వాడిలాగ కూలబడ్డాడు తాత.

అవి పొలాలు బోర్డులు ... 144... న్యాయంకోసం...ప్రభుత్వం ఉత్తరువులు.

వీరు పోలీసులి ఉత్తరువులను ప్రత్యక్షంగా అమలు పరుచుటకు తయారైన తుపాకులు.

"మనదే భూమి!" కేకలువేస్తూ ముందుకుసాగారు రైతులు.

"పోలీసులు తుపాకులు గాలి లోకి పేల్చారు.

"దున్నే వాడికే భూమి!"

తుపాకులు గురిపెట్టారు.

రైతులు ముందుకు సాగారు. వారి రక్తం వేడెక్కింది. కళ్లు నిప్పులు కురుస్తున్నాయి. ఢాం ... ఢాం ... ఢాం ... డొక్కలో...ఎదుర్రొమ్ములో ...గుండె ...రక్తం...తమ భూమికోసం, తాము

[12 వ పేజీ తరువాయి]

వాన్నే కలుషితం చేస్తోంది. వీడిక్కింద లాలా లజపతిరాయ్ నెత్తురుకక్కుకుంటూ లాహోరు వీధుల్లో చనిపోయాడు. పండిత నెహ్రూతల్లి అలహాబాదులో వీడి దెబ్బకు రక్తమోడ్చింది...."

వెంటనే లాఠీలన్నీ ఒక్కసారి. "కమ్యూనిస్టు ! కమ్యూనిస్టు ! పట్టుకోండి ! పట్టుకోండి !" అని కేకలువేసినై, ప్రజలు ఒక్కసారిగా లేచి కంగారుగా బెదిరిపోతున్నారు. తుపాకులు నోళ్లు తెరిచి గుండ్లు పేల్చుతున్నాయి. టియర్ గ్యాస్ దట్టంగా క్రమక్రమంగా పెండాలంతా ఆవరించింది.

లాఠీలు ఆ వ్యక్తికోసం మీటింగంతా దువ్వేశారు కాని, ప్రజలు అంతసేపు ఉపన్యాసం వినిగూడా, పట్టుకోమంటే అతన్ని పట్టి ఇవ్వనందుకు ఆగ్రహావేశాలతో లాఠీలన్నీ ప్రజలపైబడి వినయవిధేయతలు నేర్పుతున్నాయి.

కాని, నాయకుడు లాఠీరావు మాత్రం "ప్రజలెప్పుడూ కృతఘ్నులే" అని వాపోతూ వేదికపైనే మూర్ఛపోయాడు.

ఎడ్విన్ మానిన్ :

ఈ విద్యావిధానం ఎలాంటిదంటే, సంస్కృతి అలవరచుకోవడం మనం స్కూలు బైటికి వచ్చిన తర్వాతగాని ప్రారంభించలేం.

పుట్టి పెరిగి సేవచేసిన పొలంకోసం కదలిన రైతులు నేరస్తులు!!

తమ భూముల కోసం మరణిస్తున్నారు. అందుకు రైతులు గర్విస్తున్నారు. అభిమానంతో వారిశక్తి ఉప్పొంగుతోంది. వారు ముందుకుసాగారు ...ముందుకు సాగడమే వారి లక్ష్యంలాగా, మహాప్రళయంలా సాగారు. వారిదే విజయమని వారికి పూర్తిగా తెలిసినట్లు ఈ విధంగా తరతరాలు చచ్చేదానికంటే ఒకసారే చద్దాం అనే దీక్ష వారిని ముందుకు త్రోస్తున్నట్లు కదిలారు.

మోహన్!...రక్తంతో తడిసిన చొక్కా క్రిందుగా డొక్కదగ్గర చేయి వేసి అదుముకుంటున్నాడు. సో...దరు...లా...రా! మన...దే.. భూ...మి! ఆ తర్వాత మోహన్ కంఠం పలకలేదు.

అతని చేతిలో జండా ప్రక్క రైతు అందుకున్నాడు. మోహన్ నేలకొరిగినా మోహన్ జండా ఎగురుతున్నది మోహన్ ఆశయాన్ని సాధించమని ఘోషిస్తుంది. అతను అమరజీవి తన జెండా రెపరెపలాడుతూ వుండడం మోహన్ చివరి క్షణాల్లోకూడ చూశాడు రైతులంతా చుట్టూచేరారు. 'మాసర్వస్వం ఒడ్డి నీ ఆశయాన్ని సాధిస్తా' మని శపథం చేశారు. 'మా ప్రతిరక్తపుచుక్క నీజండాకోసం, నీ కాంక్ష కోసం బలిచేస్తాం. విజయం పొందిననాడు నీ స్మృతిని గౌరవిస్తాం. పతాకోత్సవం చేస్తాం'.

సాయంకాలానికి చాలమందిని అరెస్టుచేశారు. వారిలో రామయ్య తాతకూడ ఉన్నాడు. ఇటు పోలీసులారీలో తాత, అటు మోహన్ శవం రెండూ ఒకేసారి కదిలాయి గ్రామమంతా మోహన్ చుట్టూ చేరి విలపిస్తున్నారు. "మోహన్ ఆశయాన్ని సాధిస్తాం!" "మనదేభూమి!" అనే నినాదాలు వింటూ తాతకళ్లు మెరిశాయి. మోహన్ మరణంతర్వాత గ్రామంలో పిల్లా పెద్ద అంతా కదిలారు. తాత హృదయం గర్వంతో వుప్పొంగిపోయింది. తాత రక్తం వుడుకెత్తిపోయింది. తాత ముసలి మీసాలు నిక్కబొడిచాయి. "మనదేభూమి" "మోహన్ ఆశయాన్ని సాధిస్తాం!" తాత పిచ్చివాడిలాగ అరిచాడు. ప్రక్కనున్న కర్కశమైన పోలీసులాఠీ తాత పైకురికింది.

కాని ఈ కేక కోట్లకొలది రైతులగుండెల్లో మోగుతోందని, ఈ ఆశయం సాధిస్తారని తాతకు ఇప్పుడు తెలుసు. ఇదే న్యాయం, పీడిత లోకంలో పోరాటశక్తి ఒక్కటే మానవుని విలువకు నిదర్శనం తాతకు ఆఖరుసారి అర్థమయిందంతా.

తాతకు పుత్రశోకం కలగలేదు. ఇందరు పుత్రులు, పుత్రికలు మోహన్ గుండె మోతగా అరుస్తున్నప్పుడు శోకమా! చుట్టూ తుపాకులు గురిపెట్టి పోలీసులు పహారా ఇస్తూన్నా, తాత సగర్వంగా జండాపట్టుకుని ముందు నడుస్తున్నాడు.

□